TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 21 ఆదివారం, ఫిబ్రవరి 15, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# గెలుపు ఫార్ములాను సీఎం రేవంత్ పట్టేశారా

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలుపు ఫార్ములాను ఒడిసి పట్టేశారా విజయం



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలుపు ఫార్ములాను ఒడిసి పట్టేశారా విజయం ఆయనకు ఇప్పుడు సులువుగా లభిస్తోందా సీఎంగా బాధ్యతలు చేపట్టిన మొదట్లో ఎదుర్కొన్న ఎన్నికలు.. వాటి ఫలితాలతో పోలిస్తే.. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక తర్వాత నుంచి ఆయన జోరును పెంచినట్లుగా కనిపిస్తుంది. హోరా హోరీగా సాగిన జూబ్లీహిల్స్ ఉపపోరులో అనూహ్య రీతిలో గౌరవప్రదానికి మించిన మెజార్టీతో విజయాన్నిసాధించటం ద్వారా తన బలాన్ని.. తన వ్యూహ చతురతను అందరికి అర్థమ య్యేలా చేశారని చెప్పాలి. సీఎం రేవంత్ ను జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు.. ఆ తర్వాత అన్న రెండు భాగాలుగా చూస్తే.. ఆయనలో మార్పు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది.అదే సమ యంలో పార్టీ మీదా.. పార్టీ నేతల మీదా పట్టు కూడా స్పష్టంగా తెలుస్తోంది. ఈ మధ్యనే ముగిసిన పంచాయితీ ఎన్నికల్లో విజయాన్ని సాధించటంతో పాటు.. తమకున్న బలానికి తగినన్ని పంచాయితీలను సొంతం చేసుకోలేకపోయామన్న కొరత కాస్త ఉండేది. ఆ లోటును తాజాగా వెల్లడైన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తీర్చేసినట్లుగా చెప్పాలి. పంచాయితీ ఎన్నికలు పార్టీ గుర్తులు లేకుండా జరిగినప్పటికీ.. పార్టీ మద్దతుదారుల గెలుపును పరిగణలోకి తీసుకోవటం తెలిసిందే.పంచాయితీ ఎన్నికలతో పోలిస్తే.. మున్సిపాలిటీ , కార్పొరేషన్ ఎన్నికల్లో లభించిన తాజా విజయం సీఎం రేవంత్ ను మరింత బలంగా తయారుచేస్తుందని చెప్పాలి. ఈ ఊపులోనే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలతో పాటు.. తాజా ఎన్నికల్లో నిర్వహించని మున్సిపాలిటీలతో పాటు హైదరాబాద్ మహానగరాన్ని మూడు కార్పొరేషన్లుగా మార్చిన నేపథ్యంలో.. ఈ మూడు చోట్ల ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది.ఇటీవల కాలంలో తాను టార్గెట్ చేసిన చోట.. గెలుపును సొంతం చేసుకుంటున్నసీఎం రేవ ంత్ ను చూస్తే.. ఎన్నికల వేళ అనుస రించాల్సిన వ్యూహంపై పూర్తి పట్టు వచ్చినట్లుగా చెప్పొ చ్చు. ఆసక్తికరమైన అంశం ఏమ ంటే.. పంచాయితీ ఎన్నికలు కానీ మున్సిపల్ ఎన్నికలు కానీ.. పక్షపాతంతో.. అధికారుల జోక్యంతో.. విపక్షాలను అణిచివేసి ఎన్నికలు నిర్వహించారన్న అపవాదు పడకుండా వ్యవహరించిన తీరు సీఎం రేవంత్ కు ఇప్పుడు లాభం చేయనుంది.ప్రభుత్వ జోక్యానికి అతీతంగా.. అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా వినిపిస్తోంది.




# అది నకిలీ సమావేశం'..

### రైతులతో రాహుల్ భేటీపై బీజేపీ విమర్శలు..

**ఢిల్లీ, ఫిబ్రవరి14:** నిన్న(శుక్రవారం) లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు.శనివారం 'ఎక్స్' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా..



అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను' అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్ధాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడు తున్నారు.శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరే కిం చారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

# "30 మున్సిపాలిటీలకుపైగా సులువుగా గెలుస్తామనుకున్నాం"

**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 30 మున్ని పాలిటీ లకు పైగా సులువుగా గెలుచుకుంటామని అనుకున్నామని కానీ కొంత తగ్గిందని అన్నారు. హంగ్ వచ్చిన చోట కూడా మాకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ కు కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ గాలిలో మేడలు కట్టింది కానీ.. క్షేత్రస్థా యిలో ప్రజలు వారికి ఆశించిన మున్సిపాలిటీలు ఇవ్వలేదని ఎద్దే వా చేశారు.ఇక కరీంనగర్, నిజామాబాద్ మినహాయిస్తే బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ పేర్కొన్నారు. స్థానిక ంగా జరిగిన ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యంగా చైర్మన్ పీఠాలను దక్కించుకోవడంలో కీలకమైన ఎక్స్ అఫీషియో ఓట్ల నమోదు



విషయమై ఇప్పటికే సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు కేటీఆర్ వెల్లడించారు.ఈ మేరకు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్స్ కు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికలకు కొలమానం కాబోవని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. మన టార్గెట్ అసెంబ్లీ ఎన్నికలని పేర్కొన్నారు. ఈ మేరకు భవిష్యత్తులో ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.ఇక తెలంగాణాలో ఎంతో ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికల ఘట్టం ముగిసింది. మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి ఈనెల 11న పోలింగ్ జరిగిన విష యం తెలిసిందే. ఈ మేరకు ఫిబ్రవరి 13న ఫలితాలు వెలు వడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. మొత్తం 74 మున్సిపాలి టీలు, 3 కార్పొరేషన్లలో స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తూ విజ యకేతనం ఎగురవేసింది. అలాగే బీఆర్ఎస్ 17 సాధించింది.




# మంచి మనసు, మరోసారి బయటపడిన మానవత్వం

**హైదరాబాద్ :** పచ్చని చెట్ల మధ్య, ఉదయపు తేమ ఇంకా ఆరని నేలపై చిన్న చిన్న పాదముద్రలు... అవి మను షులవి కాదు, కొత్త ఇంటి కోసం ఎదురుచూస్తున్న కుక్కపిల్లలవి. జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ ఆ ఉదయం ఒక రాజకీయ వేదికలా కాకుండా, మానవత్వానికి అద్దం పట్టిన ప్రాంగణంలా కనిపి ంచింది. అక్కడ మాట్లాడింది పదవులు కాదు... హృదయాలు.జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఇండియన్ డాగ్ అడాప్షన్ కార్యక్రమం ఘనంగా సాగింది. రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కొండా సురేఖ చేతుల మీదుగా ఒక స్వదేశీ కుక్క పిల్లను మంత్రి సీతక్క దత్తత తీసుకోవడం అక్కడి వాతావరణాన్ని హృదయానికి హత్తుకునేలా మా ర్చింది. అది కేవలం ఒక ఆచారం కాదు.. ఒక ప్రాణికి కొత్త జీవి తం ఇచ్చిన క్షణం. అదే సమయంలో ఎంపీ రేణుకా చౌదరి కూడా ఒక కుక్కపిల్లను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిచారు.సీతక్క మాట్లాడుతూ నగర నడిబొడ్డున ఇలాంటి కార్యక్రమం జరగడం అభినందనీయం అని అన్నారు. స్ట్రే డాగ్స్‌ను దత్తత తీసుకోవడం ద్వారా వాటికి జీవించే హక్కు కల్పించడమే కాకుండా, సమాజంలో మానవ త్వాన్ని పెంపొందించవచ్చని ఆమె పేర్కొన్నారు. అహింసే కాంగ్రెస్ పార్టీ



మూల సిద్ధాంతమని గుర్తుచేసిన ఆమె, ప్రతి ప్రాణికీ జీవించే హక్కు ఉం దని స్పష్టం చేశారు. "విశ్వాసానికి మారుపేరు కుక్క" అని చెప్పిన ఆమె మాటలు అక్కడున్న వారిని ఆలోచి ంపజే శాయి. తెలం గాణలో కొన్ని ప్రాంతాల్లో కుక్కలను హతమార్చిన ఘటనలను ప్రస్తావిస్తూ, అలాంటి చర్యలను ప్రభుత్వం ఖండించిందని, సంబంధిత వారిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియంత్రణ చర్యలు పాటిస్తూ మానవత్వంతో వ్యవహ రించాలని ఆమె పిలుపునిచ్చారు. ఒక ప్రాణిని కాపాడటం అంటే మనిషిలోని మానవత్వాన్ని కాపాడటమేనని ఆమె భావోద్వేగంగా చెప్పారు. గ్రామాల్లో ఒకప్పుడు ప్రతి ఇంటికీ ఒక కుక్క ఉండేదని, పది మందితో సమానంగా అది కాపలా కాస్తుందని ఆమె గుర్తు చేశారు. మనుషుల మధ్య విశ్వాసం తగ్గుతున్న ఈ రోజుల్లో కూడా ఇంటి కుక్క మాత్రం తన యజమానిని ఎప్పుడూ మోసం చేయదని ఆమె అన్నారు.స్వదేశీ జాతుల కుక్కలను దత్తత తీసుకోవాలని మరోసారి చూపించింది.

# మహా శివరాత్రి ఉత్సవాలు

### ముస్తాబైన ఉమామహేశ్వరాలయ

**మక్తల్ :** మహాశివరాత్రి పర్వదినం కోసం మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన అతి పురాతనమైన శ్రీ ఉమామహేశ్వరాలయం ముస్తాబయ్యింది. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు .మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా 15న ఆదివారం రోజు తెల్లవారుజామున 4 గంటలకు మహా రుద్రాభిషేకం జరుగనున్నట్లు ఆలయ అర్చకులు సిద్ధిరామయ్య స్వామి తెలిపారు. అనంతరం భక్తుల చేత అభిషేకాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు .రాత్రి 9:30 గంటలకు శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు .అనంతరం భజన ,జాగరణ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. అర్ధరాత్రి 11:40 గంటల నుండి 12 :20 గంటల మధ్య ఉద్భవలింగ అభిషేక కార్యక్రమం



కొనసాగుతుందన్నారు.మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరాలయం లో జరగనున్న రుద్రాభిషేకం, అభిషేకం ,శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణ మహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ శ్రీ ఉమామహేశ్వరుల కృపకు పాత్రులు కావల్సిందిగా ఆలయం కమిటీ సభ్యులు అక్కల సత్యనారాయణ, బి. ఆంజనేయులు సూర్య ,సి.వి. ఆంజనేయులు ,బి .శ్రీనివాసులు ,పోలేపల్లి అనం తకుమార్ విజ్ఞప్తి చేశారు.17న మంగళవారం రోజు అమావాస్య సందర్భంగా స్వామివారికి తెల్లవారు జామున 4:00 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరుగుతుందన్నారు. అనం తరం 12 గంటలకు మహా మంగళహారతి భజన కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. మధ్యాహ్నం ఒకటి గంట లకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ వేడు కలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.



# ముగిసిన సేవాలాల్ విద్యార్థి సేన క్రికెట్ టోర్నమెంట్

**కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్**
**సేవాలాల్ సేన టీం ఫస్ట్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ సెకండ్**
**సేవాలాల్ విద్యార్థి సేన స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వంకుడోత్ అశోక్ నాయక్**

**మన మహతిన్యూస్ ఫిబ్రవరి 14:**కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు, సేవాలాల్ సేన క్రికెట్ టోర్నమెంట్ మరియు అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా ప్రారంభించిన కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ రమేష్ నాయక్ కంటెస్టెంట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా. రాజు నాయక్ మరియు బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వెంకయ్య ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డా. వెంకట్ నాయక్ కాకతీయ యూనివర్సిటీ టోర్నమెంట్ నిర్వహించిన సేవాలాల్ సేన క్రికెట్



ఫస్ట్ ప్రైజ్ కొట్టిన సేవలాల్ సేన టీము అభినందించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవికుమార్ అలాగే క్రీడలలో ముందుండి ఆరోగ్యంగా మంచి దృఢంగా డిపార్ట్మెంట్ వైపు అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో ఉండాలని ఈ ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అశోక్ గారిని అభినందించారు.దాదాపు 32 విభాగాలను చెందిన విద్యార్థులు, గిరిజన సంఘం నాయకులు, పాల్గొని ఈరోజు విజయవంతం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వెంకట్ నాయక్ రమేష్ నాయక్ మరియు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కాళోజి, చరణ్, శ్రీను, సచిన్ ,వెంకన్న, పాల్గొన్నారు...

# పుల్వామాలో భరతమాత సేవలో అమరులైన వీర జవాన్లకు ఇవే మా ఘన నివాళులు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా ఓం ధ్వజం దగ్గర విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 14 ఫిబ్రవరి 2019 నా పుల్వామా.దాడిలో అమరులు అయినటువంటి మన వీరా భారత జవాన్లకు స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగిందిత్యాగం వృధా కాదు -మీ ఆశయం ఆగిపోదు పుల్వామాలో భరతమాత సేవలో అమరులైన వీర జవాన్లకు ఇవే మ ఘన నివాళులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్. కార్యదర్శి మల్లికార్జునరావు.పట్టన అధ్యక్షులు భీమన్న.బజరంగ్ దళ్ నారాయణ పేట జిల్లా కో - కన్వీనర్ పసుపుల భీమేష్.శ్రావణ్,ఆంజనేయులు, ప్రవీణ్ (దేశ ),ప్రఖండ సంయోజక్ రాహుల్.ప్రఖండ సహ సంయోజక్ మూర్తి. రామాంజనేయులు.అక్షయ్. శివ. నాగరాజు. నవీన్. అంజి. మహేష్. ఆనంద్. నాగేష్. శ్రీను. వినయ్. విజయ్ కృష్ణ. అంజన్ ప్రసాద్. మల్లేష్. మణికంఠ. రమేష్. పరశురాం. శ్రీను, శంకర్,బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు



# వేంకటాద్రి గారికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు కొట్టం శిరీష రెడ్డి



**వరంగల్ 14/02/2026** శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలోని 30 వ వార్డు మదర్ థెరిసా కాలనీ కి చెందిన ఆశా వర్కర్ అన్నామణి గారి తండ్రి వేంకటాద్రి



గారు అనారోగ్య సమస్యల కారణంగా ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కొట్టం శిరీష రెడ్డి వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం శిరీష రెడ్డి గారు తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి, ఇమ్మాన్యేలు,రమేష్ పాల్గొన్నారు.

# విజయం సాధించిన 35 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నర్సమ్మ ప్రసాద్.



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14,(మన మహతి న్యూస్)**
సంగారెడ్డి మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 35వ వార్డు అభ్యర్థి నర్సమ్మ ప్రసాద్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, తన గెలుపునకు సహకరించిన ప్రతి కార్యకర్తకు, వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు ఈ




# పుల్వామా దాడి జవాన్లకు నివాళులర్పిస్తూ మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్



**మన మహతి న్యూస్ చుంచుపల్లి**
పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న వరల్డ్ రికార్డ్ గ్రహీత చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ శనివారం పుల్వామా దాడులలో మరణించిన జవాన్లకు ఘనమైన నివాళులు అర్పిస్తూ అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో 1353వ మొక్కను కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులతో కలిసి మామిడి మొక్కను నాటి వీర జవాన్లకు నివాళులర్పించారు.

# అన్నపూర్ణ స్వీట్ హౌస్ షాపును ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్



**కొండాపూర్ మన మహతిన్యూస్ ఫిబ్రవరి 14:** సిద్ధిక్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నపూర్ణ స్వీట్ హౌస్ షాపును కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. అన్నపూర్ణ స్వీట్ హౌస్ షాపు యాజమాన్యం హనుమాన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టమర్ల నమ్మకం పొందుతూ, మరిన్ని శాఖలుగా విస్తరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సిద్దిక్ నగర్ కాలనీ అధ్యక్షులు బుడుగు తిరుపతి రెడ్డి, మాజీ అధ్యక్షులు కాలే బసవరాజు, సీనియర్ నాయకులు నందు, యాదయ్య గౌడ్, గువ్వల రమేష్, సాగర్ చౌదరి, గణపతి, లక్ష్మి బాయి, సరోజ రెడ్డి, రవి, ఆనంద్ చౌదరి, శివ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ హనుమకొండ జిల్లా బాలాజీ బంజారా కాలనీ సేవాలాల్ ప్రాంగణం రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ఆధ్వర్యంలో సేవా లాల్ మహారాజ్ గారి 287వ జయంతి వేడుకలు

**వరంగల్ హనుమకొండ జిల్లా :** వరంగల్ హనుమకొండ జిల్లా ప్రజలందరికీ నమస్కారం
తేదీ: 15 ఫిబ్రవరి 2026, ఆదివారం సమయం: ఉదయం 8:00 గంటలకు స్థలం: సేవాలాల్ ప్రాంగణం బాలాజీ బంజారా కాలనీ గుండ్ల సింగారం హనుమకొండ లో ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ గ్రామం లోని నాయకులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు, శ్రేయోభిలాషులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, యువకులు, మహిళలు మరియు ప్రతి ఒక్కరూ ఈ ఆహ్వానాన్ని స్వీకరించి కుటుంబ సభ్యులతో కలిసి తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి. రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ప్రజలందరికీ ఇదే ఆహ్వాన పత్రిక తప్పక అందరూ రావాల్సిందిగా మనవి చేస్తూ జై సేవాలాల్ జై జై సేవాలాల్



# పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం.

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.నిన్న వెలువడిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా తీర్పును సదా గౌరవిస్తామని, పార్టీ కోసం కృషి చేసిన కార్య కర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కొండయ్య అన్నారు. శనివారం మక్తల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఇంట్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

# ప్రభుత్వం.సాగు భూములన్నిటికి రైతు భరోసా ఇవ్వాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు జి శ్రీనివాసులు.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం.తెలంగాణ ప్రభుత్వం ఖరీఫ్,రబీ సీజన్ అనకుండా సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని కృష్ణ బి జె పి.మండల మాజీఅధ్యక్షుడు జి. శ్రీనివాసులు కోరారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాలు 15000 ఇవ్వాలి కానీ 12000 వేలు మాత్రమే ఇస్తున్నారు.అప్పుడు అలా మోసం చేసి 3000 తక్కుచేస్తే ఇప్పుడు కొత్తగా యాసంగిలో పంటలు వేసిన వారికి శాటిలైట్ ఆధారంగా రైతు భరోసా ఇస్తాం అనడం సరి అయినది కాదు అని అన్నారు.పంటలు సాగు చేసే భూములన్నిటికి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది కావున వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసి ఆదుకోవాలని అన్నారు.

# స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన అభ్యర్థులను పరామర్శించిన పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్.



**మన మహా తినేసి ప్రతినిధి నారాయణపేట జిల్లా.** అమర చింత.మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓటమి చెందిన వ్యక్తులను పరామర్శించడం జరిగింది.అమరచింత మున్సిపల్ లో నిర్వహించిన మున్సిపల్ ఎలక్షన్స్ లో 3వ వార్డు అభ్యర్థి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన తోఫీక్ టిపిసిసి అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ పరామర్శించి తనకి పార్టీ అండగా ఉంటుందని వారిని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు అండగా ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ నందిమల్ల సర్పంచ్ రాజేందర్ రెడ్డి శ్యామ్ కుమార్ బుచ్చిరెడ్డి సత్య రెడ్డి రాజేశ్వర్ రెడ్డి వీరేష్ గౌడ్ , శ్రీ రామ్ నరేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడెబల్లుర్ టు మహబూబ్నగర్. రూ.3,175 కోట్లతో హైవే




**మన మహతి న్యూస్ ప్రతినిధి.హైదరాబాద్.**పనాజీ కారిడార్లో భాగంగా గుడెబల్లూర్ నుంచి మహబూబ్నగర్ వరకు 80 కి.మీ మేర 4 వరుసల హైవేకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.3,175 కోట్ల అంచనాతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు వల్ల ప్రయాణ సమయం 3 గంటల నుంచి గంటన్నరకు తగ్గనుంది. మహబూబ్నగర్, నారాయణపేట. మక్తల్ వంటి ప్రాంతాలకు రవాణా సౌకర్యం పెరుగుతుంది. ఫార్మా, మెడికల్ క్లస్టర్లను అనుసంధానిస్తూ సాగే ఈ రహదారి అభివృద్ధికి ఊతమివ్వనుంది.

# కొప్పుల రామారావు తల్లి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దామాల సర్వయ్య

**ఖమ్మం జిల్లా బ్యూరో/ ఫిబ్రవరి 14** కొప్పుల రామారావు తల్లి దశదిన కార్యక్రమం సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దామాల సర్వయ్య పాల్గొని మరణించిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ాామాల సర్వయ్య మాట్లాడుతూ, తల్లిదండ్రులు కుటుంబానికి ఆత్మబలం, ఆదర్శమని పేర్కొన్నారు. వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ కుటుంబ సభ్యులపై ఉంటాయని, ఇలాంటి విషాద సమయంలో




ధైర్యంగా ఉండాలని సూచించారు. సమాజం ఎప్పుడూ వారి వెంట ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, అధికార ప్రతినిధి జాకబ్, ప్రముఖ జర్నలిస్ట్ యలమందల జగదీశ్,ఇంచార్జి దామాల సత్యం, నంగరా బేరి రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ భద్రు నాయక్,అడ్వకేట్ ప్రభుత్వ ,పిపి కొట్టే అజయ్ కుమార్,బండి కుమార్,భారత్,మండలనాయకులు వెంకన్న, రామారావు,వరద సాయి పాల్గొన్నారు.

# ఉచితంగా రూ.1000 ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్!





జాతీయ రహదారులపై మరుగుదొడ్ల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు చీనాూ× వినూత్న కార్యక్రమం చేపట్టింది. టోల్ ప్లాజాల వద్ద అపరిశుభ్రంగా ఉన్న టాయిలెట్లను ఫోటో తీసి 'రాజ్మార్గ యాత్ర' యాప్లో అప్లోడ్ చేస్తే, రూ.1000 ఉచిత ఫాస్ట్యాగ్ రీఛార్జ్ లభిస్తుంది. పేరు, వాహనం నంబర్ వంటి వివరాలతో జూన్ 30, 2026 వరకు ఈఛాలెంజ్లో పాల్గొనవచ్చు. ప్రయాణికుల ఫిర్యాదు నిజమని తేలితేనే ఈరివార్డు అందుతుంది. ఈ వినూత్న ఐడియా ద్వారా హైవేలపై స్వచ్ఛతను పెంచాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# పుల్వామా ఉగ్రదాడికి నేటితో ఏడేళ్లు







పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది CRPF జవాన్లు మృతి చెంది సరిగ్గా నేటికీ ఏడేళ్లు.. ఆ అమరవీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళులు.. అమరవీరులను స్మరించుకున్న ప్రధాని మోదీ.. సైనికుల సంకల్పం, దేశ సేవ ఎప్పటికీ నిలిచి ఉంటాయి, సైనికుల త్యాగానికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది : ప్రధాని మోదీ

# నిఘా నేత్రాలను కను మాయ చేసి పోలీస్ పోలీస్ రెక్కీటైపులో - చైన్ చస్నర్



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.15** నిఘ నేత్రాల సాక్షిగా పోలీస్ రెక్కీ టైపులో చైన్ చోరీ తిరువూరు (మం) చిక్కుళ్ళగూడెం లో ఉప్పు అనసూర్య అనే వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ.గ్రామంలో మూడ్రోజుల పాటు రెక్కీ నిర్వహించి దొంగతనానికి పాల్పడిన వైనం.5లక్షల విలువైన 6కాసులు (నాంతాడు) తెంచుకుని పారిపోయిన దొంగ.బాధితురాలు ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న పోలీసులు.జరిగిన ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ గా పరిగణించడంతో సాంకేతికపరంగా అన్ని వైపుల జల్లెడ పట్టిన పోలీసులు.దొంగతనానికి పాల్పడిన నిందితుడు ఉదయం విజయవాడ రోడ్డు బాడవ టోల్ ప్లాజా నుండి వచ్చినట్లు గుర్తించినట్లు సమాచారం.దొంగతనం అనంతరం గ్రామస్తులు వెంబడిం చినప్పటికీ చాకచక్యంగా తప్పించుకొని వచ్చిన దారే వెళ్లినట్లు తెలిసింది. పూర్తి వివరాలు మరో సంచికలో

# ఆత్మీయ విందులో శాసనసభ్యులు కొలికపూడి సతీమణి మాధవికి ఆడపడుచు కు గౌరవకానుక ను ఇచ్చిన - మంత్రి నారా లోకేష్







**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ ఫిబ్రవరి.15** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ ఆహ్వానం మేరకు ఉండవల్లి క్యాంపు కార్యాలయం నందు ఎన్టీఆర్ జిల్లా మరియు గుంటూరు జిల్లాల శాసనసభ్యులు మరియు లోకసభ సభ్యులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు కుటుంబ సమేతంగా హాజరైన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆత్మీయ విందు అనంతరం విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ప్రజా ప్రతినిధులతో సరదాగా కబుర్లు చెప్తూ ముచ్చటించిన నారా లోకేష్ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు వారి సతీమణి మాధవి కి మంగళగిరి పట్టుచీరను ఆడపడుచు కానుకగా ఇచ్చి గౌరవించిన మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కొలికిపూడి దంపతులు పాల్గొన్నారు.

# ఏ.కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీ షా

**- నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్:ఫిబ్రవరి 15** ఏ.కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాడార్మెటరీ,తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్. పాఠశాల ఆవరణలో అపరిశుభ్ర వాతావరణన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.పారిశుద్ధ లోపం ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయి శుభ్రత కొరకు తగు ఆదేశాలను జారీ చేసినట్లు పేర్కొన్న జిల్లా కలెక్టర్. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని 6.నెలల పాటు నిర్వహణ బాధ్యతల్ని ఎంపీడీవోకు అప్పగించామన్న జిల్లా కలెక్టర్.పాఠశాలలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా.

# రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.. అందరూ సుభిక్షంగా ఉండాలి..!



**హైదరాబాద్ :** మహా శివరాత్రి పర్వదినాన్ని పునస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా జీవించేలా దీవించాలని పరమశివుడిని ప్రార్థిస్తున్నట్టు కేసీఆర్ వెల్లడించారు. సహనానికి, త్యాగానికి ప్రతీక.. సృష్టి లయకారుడైన ఉమా మహేశ్వరుడు హిందూ మత భక్తులచేత నిత్య పూజలందుకుంటారని గులాబీ బాస్ పేర్కొన్నారు.భక్తి శ్రద్ధలతో కొలిస్తే చాలు సామాన్య భక్తుల కోరికలూ తీర్చే భోళా శంకరునిగా భారతీయ ఆధ్యాత్మిక సామాజిక జీవనంలో పరమశివునిది ప్రత్యేక స్థానం అని కేసీఆర్ అన్నారు. ప్రాణకోటిని రక్షిస్తూ, సృష్టి మనుగడకోసం గరళాన్ని మింగిన మహా త్యాగి శంకరుడు.. ఆది యోగి, గరళకంఠుడు, ఆ పరమేశ్వరుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు సుఖశాంతులు ప్రసాదించి, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా దీవెనలు అందించాలని, దేవ దేవుడైన ఆ చంద్రశేఖరుడిని కేసీఆర్ ప్రార్థించారు.

# మున్సిపల్ ఫలితాలతో ఆ రెండు పార్టీల పొత్తుకు తొలి అడుగు

హైదరాబాద్, ఫిబ్రవరి 14: మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు.కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని



మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు.'జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

# కుక్కపిల్లను దత్తత తీసుకున్న మంత్రి సీతక్క


హైదరాబాద్, ఫిబ్రవరి 14: తెలంగాణ మంత్రి సీతక్క.. ఓ కుక్కను దత్తత తీసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో శనివారం డాగ్ అడాప్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఓ కుక్కను దత్తత తీసుకున్నారు. మంత్రి కొండా సురేఖ, ఎంపీ రేణుకా చౌదరి చేతుల మీదుగా ఇండియన్ బ్రీడ్‌కు చెందిన ఓ కుక్క పిల్లను మంత్రి సీతక్క దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు కుక్క పిల్లలను దత్తత తీసుకున్నారు. మంత్రు లు కొండా సురేఖ, సీతక్క, ఎంపీ రేణుకా చౌదరి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సీతక్క.. కార్యక్రమాన్ని నిర్వహించిన జీహెచ్ఎంసీ అధికారులను అభినందించారు. నగరం నడిబొడ్డున ఇలాంటి మంచి కార్యక్ర మం నిర్వహించడం అభినందనీయమన్నారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడం ద్వారా.. వాటికి జీవించే హక్కు కల్పించ టంతో పాటుగా సమాజంలో మానవత్వాన్ని పెంపొందించవచ్చని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచంలో ప్రతి ప్రాణికి జీవించే హక్కు ఉందని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అహింసా సిద్ధాంతాన్నే




ఎల్లప్పుడూ అనుసరిస్తూ వస్తోందని.. అహింసా యుత పద్ధతులలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని గురుచేశారు. విశ్వాసానికి, నమ్మకానికి కుక్క మారుపేరు అని.. ఇంట్లో ఒక కుక్క ఉంటే సురక్షితంగా, భద్రతా ఉన్నామనే భావన ఉంటుందన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి సీతక్క తెలిపారు.మంత్రి సీతక్క వార్నింగ్.మరోవైపు తెలంగాణలో ఇటీవలి కాలంలో కుక్కలను చంపేసిన ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటనలపై మంత్రి సీతక్క స్పందించారు. కొన్నిచోట్ల కొంతమంది సర్పంచులు కుక్కలను చంపివేయించిన ఘటనలు ప్రస్తావిస్తూ.. అలాంటి చర్యలను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందన్నారు. అలాంటి చర్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ తప్పులను ప్రభుత్వానికి ఆపాదించడం సరైంది కాదని అన్నారు. వీధి కుక్కలను చంపకూడదని, నియంత్రణ చర్యలు పాటించి.. మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు.గతంలో గ్రామాల్లో ప్రతి ఇంట్లోనూ ఒక కుక్క ఉండేదని.. పది మందితో సమానంగా కాపలా కాసేదని సీతక్క గుర్తుచేశారు. అందరూ స్వదేశీ కుక్కలను దత్తత తీసుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మానవత్వ విలువలు తగ్గిపోయి మానవ సంబంధాలు దెబ్బతింటున్న నేటి పరిస్థితులలో.. కుక్క మాత్రం ఎల్లప్పుడూ తన యజమాని పట్ల విశ్వాసంతో ఉంటుందని సీతక్క అన్నారు.

# పోలీస్ వేషం చూసి మోసపోకు అది నమ్మి మునిగిపోకు

హైదరాబాద్, ఫిబ్రవరి 14:ఇటీవల కాలంలో సైబర్ మోసాలు ఎక్కువయ్యాయి. చాలా మంది ఈజీ మనీ కోసం సైబర్ నేరాల బాట పడుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు అమాయకులను టార్గెట్ చేసి అందిన కాడికి దోచుకుంటున్నారు. సైబర్ నేరాల్లోనూ రోజుకో కొత్త తరహా నేరాలు వెలుగులోకి వస్తున్నాయి. అందులోనూ ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు డిజిటల్ అరెస్ట్. మేం సీబీఐ, ఈడీ, ఇన్ కం ట్యాక్స్ నుంచి కాల్ చేస్తున్నా మని అమాయకలకు వీడియో కాల్స్ చేస్తున్నారు. మీ పేరుతో డ్రగ్స్ పార్శిల్ వచ్చిందని.. కేసు నుంచి తప్పించాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆందోళనకు గరవుతున్న చాలా మంది అడిగిన వెంటనే డబ్బులు పంపుతున్నారు. చాలా మంది చదువుకున్న వారు డిజిటల్ అరెస్టు కారణంగా కోట్లు నష్టపోయారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఓ వీడియో షేర్ చేశారు. ఓ వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటి..? మనల్ని సైబర్ కేటుగాళ్లు ఎలా మోసం చేస్తున్నారు.. ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశాలను



వివరించారు. ఆ వీడియోను సజ్జనార్ ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పోలీస్ వేషం చూసి మోసపోవద్దని.. వీడియో కాల్ నమ్మి మునిగిపోకూడదని హెచ్చరించారు. అసలు డిజిటల్ అరెస్టులు అనేవి ఉండవని చెప్పారు.' డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల గురించి ఈ వీడియోలో చాలా చక్కగా వివరించారు. నకిలీ పోలీసులుగా మారి.. వీడియో కాల్స్ ద్వారా ప్రజలను ఎలా భయపెడుతున్నారో పూసగుచ్చినట్లు చెప్పారు. దయచేసి గమనిం చండి... పోలీసులు ఎప్పుడూ వాట్సాప్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ జరపరు, డబ్బులు అడగరు. అసలు డిజిటల్ అరెస్ట్ అనే పదమే చట్టంలో లేదు. ఇలాంటి కాల్స్ వస్తే ఆందోళన చెందకండి. హైదరాబాద్ పోలీసులు చేపట్టిన 'జాగృత్ హైదరాబాద్ - సురక్షిత్ హైదరాబాద్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఈ వీడియోను షేర్ చేసి, మీ వారికి కూడా అవగాహన కల్పించండి.' అని సజ్జనార్ వెల్లడించారు.

# దెబ్బతీసిన రెబెల్స్ - బరిలోకి దిగి సత్తా చాటిన స్వతంత్ర అభ్యర్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 14: మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో పలు చోట్ల రెబెల్స్ సత్తా చాటారు. తమకు వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు సీటు కావాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. ప్రధాన పార్టీలు ససేమిరా అనడంతో వారు తమ బాధ్యతలను వదులుకుని స్వతం త్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలా పోటీ చేసిన అభ్యర్థులుగా బరిలోకి దిగారు. కొన్నిచోట్ల బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. జగిత్యాలలో మొత్తం 9 మంది కాంగ్రెస్ రెబెల్స్ విజయం పతాకం ఎగురవేశారు. వారందరు ఎవరా అని ఆరాతీయగా మంత్రి జీవన్‌రెడ్డి అనుచరులే కావడం గమనార్హం. అక్కడ బీజేపీ రెబెల్స్ మరో ముగ్గురు విజయఢంకా మోగించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 6 మంది, కోదాడలో ముగ్గురు, హుజూరాబాద్‌లో ఇద్దరు, కామారెడ్డిలో ముగ్గురు కాంగ్రెస్ రెబెల్స్ సత్తా చాటారు.నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో 10వ వార్డులో బీఆర్ఎస్ రెబెల్ అభ్యర్థి పోటీ చేశారు. కానీ ఓట్లు చీలి కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఎజాస్, బీఆర్ఎస్ అభ్యర్థిపై కేవలం ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. దాంతో బీఆర్ఎస నేతలు తలపట్టుకుంటున్నారు.కరీంనగర్ కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ రెబెల్ కారణంగా అక్కడ ఆ పార్టీ ఓటమికి గురయ్యింది. బీఆర్ఎస్ అభ్యర్థి చంద్రయ్యకు 938 ఓట్లు రెబెల్ అభ్యర్థి దాసరి సాగర్‌కు 1,535 వచ్చాయి. దాంతో అక్కడ 1,703 ఓట్లు పొందిన బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ విజేతగా



నిలిచారు.మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో 114 వార్డుల్లో కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థుల కారణంగా రెండు చోట్ల ఓడిపోయింది. ఒకటో వార్డులో కేవలం తొమ్మిది ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కాంతయ్యపై బీజేపీ అభ్యర్థి సిద్ధార్థ గెలిచాడు. 14 వార్డులో ఇద్దరు కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులు 290 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి అడ్డగూరి రమేశ్‌కు 111 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థికి 411 ఓట్లు దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థులు వేర్వేరుగా పోటీ చేయడంతో ఓటర్లు సైతం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని కాంగ్రెస్ నేతలు విశ్లేషిస్తున్నారు.జనగామ మున్సిపాలిటీ లో 2 స్థానాలు, మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఐదు చోట్ల రెబెల్స్ కారణంగా కాంగ్రెస్ నష్టపోయింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీలోని 16వ వార్డులో రెబెల్ అభ్యర్థి కారణంగా కాంగ్రెస్ ఒక వార్డును కోల్పోయింది. అక్కడ పురపాలికలోని కాంగ్రెస్ అభ్యర్థికి 250 ఓట్లు దక్కగా రెబెల్‌కు 222 ఓట్లు లభించాయి. ఫలితంగా బీఆర్ఎస్ అభ్యర్థి గజ్జల మహేశ్ కేవలం 13 ఓట్ల తేడాతో గెలిచారు. 17వ వార్డులో కాంగ్రెస్ తరపున ఇద్దరు తిరుగుబాటు అభ్యర్థులు పోటీలో నిలిచారు. దాసరి స్వరూపకు 174 ఓట్లు, దాసరి గంగా జమునకు 80 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థిని షబానా షర్వీన్?కు 232 ఓట్లు వచ్చాయి. ఫలితంగా ఆమెపై ఇండిపెండెంట్ అభ్యర్థిని ఫర్హానాజ్ 23 ఓట్లతో సత్తా చాటింది.ఇల్లెందు మున్సిపాలిటీలో 24 వార్డులో దాదాపు 19 స్థానాలు కాంగ్రెస్ బరిలో నిలిచింది. 3 వార్డుల్లో బీఆర్ఎస్, రెండు చోట్ల ఇద్దరు స్వతంత్రులు సత్తా చాటారు. అయితే ఇక్కడ స్వతంత్రుల్లో ఒకరు కాంగ్రెస్‌రెబెల్. మొత్తం మీద ఇక్కడ అధికార పార్టీకి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరటం, అభ్యర్థుల ఎంపికలో లోటుపాట్ల కారణంగా బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంది.మొత్తం మీద రెబల్స్ ఎఫెక్ట్ అన్ని పార్టీల మీద కనిపించింది. అధికార పార్టీనే కాకుండా అటు విపక్షమైన బీఆర్ఎస్, బీజేపీలకు అసంతృప్తుల సెగ గట్టిగానే తగిలింది. పార్టీ జెండాలు మోసిన తమకు టికెట్ ఇవ్వకుంటే గెలుపోటములను ఎలా ప్రభావితం చేస్తామో రెబల్స్ అన్ని పార్టీలకు రుచి చూపించారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం

కుభీర్ : ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని అధిక ధరలకు అమ్మితే డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారిణి సారిక రావు ) హెచ్చరించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని శ్రీరామ ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాన్ని శనివారం ఆమె సందర్శించారు.నాలుగు రోజుల క్రితమే ఈ దుకాణ లైసెన్స్ రద్దుకు జిల్లా ఉన్నతాధి కారులకు సిఫారసు చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఈ దుకాణాన్ని తెరిచి ఉంచుతూ రూ. 266 రూపాయల యూరియా బస్తా రూ.360 నుండి రూ. 370 వరకు విక్రయిస్తున్నారని రైతులు ఫిర్యాదు చేయడంపై ఆమె మండిపడ్డారు. తాము ఎరువులను విక్రయించడం లేదని, రైతులు బుక్ చేసుకున్న యూరియా బస్తాలను ఇవ్వడం కోసమే దుకాణం తెరిచి ఉంచినట్లు డీలర్ తెలిపారు.ఈ సందర్భంగా వెంటనే



దుకాణాన్ని వ్యవసాయ అధికారిని సారిక రావు మూసి వేయించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని రెండు ఫర్టిలైజర్ షాపులను ఆమె తనిఖీ చేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఏవో సారిక రావు తో మాట్లాడుతూ ఫర్టిలైజర్ యాప్ వల్ల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. కొద్దిరోజుల్లో సమస్య తీరిపోతుందని అధిక ధరలకు యూరియాను విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

# మున్సిపల్ జోష్ రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్

హైదరాబాద్, ఫిబ్రవరి 14: తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా డిసైడ్ చేసినట్లు




తెలుస్తోంది.(శనివారం) సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

# నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్ల ఖర్చు ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి

నిజామాబాద్ : తెలంగాణ మున్సిపల్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు ఆ ఎన్నికలను ప్రతిష్ఠా త్మకంగా తీసుకోగా.. అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. కొందరు అభ్యర్థులు లక్షలు, కోట్లు ఖర్చు పెట్టినా.. విజయం సాధించలే కపోయారు. నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు వెచ్చించిన నిజామాబాద్ కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి కాటిపల్లి శమంతకు స్థానిక ఓటర్లు షాకి చ్చారు. 19వ డివిజన్ నుంచి బరిలోకి



దిగిన ఆమె.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. నామినేషన్ సమయంలో ఆమె మున్సిపాలిటీకి పన్ను బకాయి ఉండటంతో రూ. 8 కోట్లు పన్ను చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత ముందుగానే మేయర్ అభ్యర్థిగా ప్రకటిం చటంతో గెలుపు కోసం ఏమాత్రం వెనకాడలేదని సమాచారం. డివిజన్‌లోనూ ఓటుకు డబ్బులిచ్చినా ఓటర్లు కనికరం చూపలేదు. మట్నత్తంగా ఆమె 20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది.కాగా, నిజామాబాద్ కార్పొరేషన్‌లో మట్నత్తం 60 డివిజన్లు ఉండగా.. బీజేపీ 28 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ ఒక్క చోట మాత్రమే విజయం సాధించాయి. ఏ పార్టీకి ఇక్కడ స్పష్టమైన ఆధిక్యత లభించలేదు. మేయర్ పీఠం దక్కాలంటే 31 స్థానాలు రావాలి. ఎంఐఎంతో కలిపి తమకు 31 స్థానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓట్లతో తామే ఇందూరు మేయర్ స్థానాన్ని దక్కించుకుంటామని బీజేపీ నేతలు అంటున్నారు. ఈ నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.ఇక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో 66 చోట్ల స్పష్టమైన ఆధిక్యాన్ని ఆ పార్టీ సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. బీజేపీ ఒక్క మున్సిపాలిటీలోనూ సగానికంటే ఎక్కువ వార్డులు గెలుచుకోలేకపోయింది. వార్డుల పరంగా చూస్తే మొత్తం 2,581 వార్డుల్లో కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 716, బీజేపీ 261, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు, ఇతరులు కలిపి 257 చోట్ల విజయం సాధించారు. మట్నత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 3 కాంగ్రెస్ దక్కించుకోగా.. ఒకటి బీజేపీ, మరో మూడు చోట్ల హంగ్ ఏర్పడింది. హంగ్ ఉన్న చోట్ల కూడా కాంగ్రెస్ పార్టీకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# మున్సిపల్ జోష్ రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్



హైదరాబాద్, ఫిబ్రవరి 14: తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. (శనివారం) సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది

# ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం వారం రోజులు గడిచినప్పటికీ

హైదరాబాద్, ఫిబ్రవరి 14: హైదరాబాద్‌లోని బాచుపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పల్లె అనంతమ్మ (56) గత వారం రోజుల క్రితం ఈ హాస్పిటల్ నుంచి కనిపించకుండా పోయింది. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. జనవరి 29న కిష్టాపూర్




గ్రామంలో సదరు హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత చికిత్స పేరుతో జనవరి 30న కంటి ఆపరేషన్ కోసం గ్రామస్తులను బస్సులో బాచుపల్లి హాస్పిటల్‌కు తరలించారు. కిష్టాపూర్ నుంచి 10 నుండి 15 మంది వెళ్లగా.. అంతా తిరిగి వచ్చారు. కానీ అనంతమ్మ మాత్రం తిరిగి రాలేదు. హాస్పిటల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలో ఈ నెల 5వ తేదీన అనంతమ్మ హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.అయితే వారం రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మా అమ్మ మాకు కావాలి' అంటూ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. 'మా అమ్మను ఎలా తీసుకొచ్చారో అలాగే అప్పగించాలి' అని అనంతమ్మ కొడుకు డిమాండ్ చేస్తున్నాడు. మహిళ ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.

